# Official Spokesperson's response to media queries regarding the situation in Afghanistan

August 16, 2021

# ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితులకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఆగస్ట్ 16, 2021

**ఆఫ్ఘనిస్థాన్‌లో నెలకొన్న పరిస్థితులకు సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“గత కొద్ది రోజులుగా కాబూల్‌లో భద్రతాపరమైన పరిస్థితులు తీవ్రంగా దిగజారాయి. ఇప్పుడు మేము ఈ విషయాన్ని చెబుతున్న సమయంలో కూడా అక్కడి పరిస్థితి వేగంగా మారిపోతోంది.

2. ఆఫ్ఘనిస్థాన్‌లో జరుగుతున్న పరిణామాలు అన్నింటినీ భారత ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోంది. భారతీయ పౌరులను వెంటనే స్వదేశానికి తిరిగి వచ్చేయాలని కోరడంతో సహా, వారి రక్షణ మరియు భద్రతకు సంబంధించి ఎప్పటికప్పుడు మేము సూచనలను జారీ చేస్తూనే ఉన్నాం. అత్యవసర సంప్రదింపు నంబర్లను జారీ చేశాం అలాగే కమ్యూనిటీ సభ్యులకు సహాయాన్ని కూడా అందిస్తున్నాం. భారత్‌కు తిరిగి రావాలనుకుంటున్న భారతీయ పౌరులు ఆఫ్ఘనిస్థాన్‌లో ఇంకా కొంత మంది ఉన్నారన్న సంగతి మాకు తెలుసు, వారితో సంప్రదింపులు జరుపుతున్నాం.

3. ఆఫ్ఘన్ సిక్కులు అలాగే హిందూ వర్గాలకు చెందిన ప్రతినిధులతో మేము ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాం. ఆఫ్ఘనిస్థాన్‌ను విడిచి రావాలనుకుంటున్న వారిని భారత్‌కు తిరిగి తీసుకొచ్చేలా మేము తగిన సదుపాయాలను ఏర్పాటు చేస్తాం. మన పరస్పర అభివృద్ధి, విద్య అలాగే ప్రజా సంబంధ ప్రయత్నాలను ప్రోత్సహించడంలో మన భాగస్వాములుగా ఉన్న ఆఫ్ఘన్ పౌరులు అనేక మంది ఉన్నారు. వారందరికీ మేము చేదోడుగా నిలుస్తాం.

4. కాబూల్ విమానాశ్రయం నుంచి వాణిజ్యపరమైన కార్యకలాపాలను నేడు నిలిపివేశారు. స్వదేశానికి తరలించేందుకు మేము చేపడుతున్న చర్యలకు దీనివల్ల విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఈ ప్రక్రియను తిరిగి మొదలుపెట్టడానికి విమానాల రాకపోకల పున:ప్రారంభం కోసం మేము ఎదురుచూస్తున్నాం.

5. ఆఫ్ఘనిస్థాన్‌లో నెలకొన్న పరిస్థితులను అత్యున్నత స్థాయిల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్న భారతీయ పౌరుల రక్షణ మరియు భద్రత అలాగే అక్కడ మనకున్న ప్రయోజనాలను పరిరక్షించుకుంటామన్న భరోసానిచ్చేవిధంగా ప్రభుత్వం అన్నిరకాల చర్యలను చేపడుతుంది.”

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 16, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.